



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 12 సంచిక : 353 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 23 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :353 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 23 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్ నీ ఇష్టం!

### జగన్‌కు నారా లోకేశ్ ఐదోసారి సవాల్

- విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశం
- డీఎస్సీపై చర్చకు రావాలంటూ జగన్‌కు ఐదోసారి సవాల్ విసిరిన లోకేశ్
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని హామీ
- కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని భరోసా
- వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చేవారికి నో ఎంట్రీ అని స్పష్టం చేసిన లోకేశ్
- త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

**పెన్ పవర్ డెస్క్:**డీఎస్సీ నియామకాలపై చర్చకు రావాలంటూ వైసీపీ అధినేత జగన్ కు తాను ఐదోసారి సవాల్ విసురుతున్నానని, దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. "టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు, బయటకు రా!" అని లోకేశ్ తీవ్ర స్వరంతో జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఎలా పనిచేశారని ఆయన ఎద్దేవా చేశారు."ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్, ఇప్పుడు మేం పారదర్శకంగా భర్తీ చేసిన 16 వేల ఉద్యోగాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు అంటే కూడా ఆయనకు అవగాహన లేదు. అసెంబ్లీలో వారి ఆరోపణలకు సమాధానం చెప్పినా, బయటకు వచ్చి మళ్ళీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కష్టపడి టెట్, డీఎస్సీ రాసి ఎంపికైన ఉపాధ్యాయులను అవమానించడం మానుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. జగన్ చెప్పే అబద్ధాలను కార్యకర్తలు బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తలే పార్టీకి బలం**

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారి

- మిగతా 2లో

## నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా..

## టీచర్లలో టీచర్ గా..!

- విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం
- లోకేశ్ ఆచరణాత్మక శైలిపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి హర్షం

- మిగతా 2లో



## ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?

- మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ప్లంబర్లతో దిద్దించారని ఆరోపణ
- రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలని ప్రజలకు పిలుపు
- గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారన్న సీఎం
- ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తామని హామీ



**పెన్ పవర్ డెస్క్:**మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు

- మిగతా 2లో

### అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు..

- నెట్‌జీరో గ్రామమే లక్ష్యం.. అలవరం కోడూరులో సీఎం చంద్రబాబు పర్యటన
- పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- వంటగది వ్యర్థాలతో సేంద్రియ ఎరువు, మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారాలు
- సౌర విద్యుత్‌తో ఇండక్షన్ స్టవ్ వినియోగం ద్వారా గ్యాస్, కరెంట్ ఆదా
- ఆదర్శంగా నిలుస్తున్న నెట్‌జీరో విధానాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళిక






### ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

## 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల

- విడుదలైన ఏపీ జాబ్ క్యాలెండర్
- 4 దశల్లో 10,060 ఉద్యోగాల భర్తీ
- సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరుసగా నోటిఫికేషన్లు
- ఉన్నత విద్యాశాఖలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 పోస్టులను భర్తీ చేసేందుకు ఉద్దేశించిన "జాబ్ క్యాలెండర్-2026"ను విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక

- మిగతా 2లో




## బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

- ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంతో ప్రధాని మోదీ సమావేశం
- కొత్త ఆలోచనలతో పార్టీని బలోపేతం చేయాలని బృందానికి దిశానిర్దేశం
- యువతను లక్ష్యంగా చేసుకుని 'యువ సంవాద్' కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- యూపీ, పంజాబ్ ఎన్నికల సన్నద్ధతపై త్వరలో పార్టీ సమీక్ష
- 'వందేమాతరం'పై కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ బీజేపీ తీర్మానం

- మిగతా 2లో

## రూ.7,000 కోట్లతో కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్లు..

### తెలంగాణకు ప్రయోజనం



- రూ.7,000 కోట్లతో ఎల్‌పీజీ పైప్‌లైన్ విస్తరణకు కేంద్రం ఆమోదం
- తెలంగాణలోని చర్లపల్లి నుంచి నాగ్‌పూర్ వరకు కీలక మార్గం
- దేశవ్యాప్తంగా 1,800 కిలోమీటర్ల మేర కొత్త లైన్ల నిర్మాణం
- ప్రాజెక్టును చేపట్టనున్న గెయిల్ ఇండియా లిమిటెడ్
- తగ్గనున్న రవాణా ఖర్చులు, ప్రమాదాల ముప్పు

**పెన్ పవర్ డెస్క్:**దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ. 7,000 కోట్ల వ్యయంతో ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ

- మిగతా 2లో

## యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 సీజన్ 2

### పోస్టర్ ఆవిష్కరించిన దిల్ రాజు.. ఫస్ట్ ప్రైజ్ రూ.3 లక్షలు!

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ సంస్కృతి, పండుగలు, చరిత్రను తమ కెమెరాతో ప్రపంచానికి చూపించాలనుకునే యువ ఫిల్మ్ మేకర్స్‌కు అదిరిపోయే అవకాశం . బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 - సీజన్ 2' నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. యువతలోని సృజనాత్మకతకు పదును

- మిగతా 2లో






## నన్ను, నా కుటుంబాన్ని టార్గెట్ చేశారు..

### మంత్రి కొండా సురేఖ లేఖ

- అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీకి విజ్ఞప్తి
- విచారణ జరుగుతున్న సమయంలో తనపై బహిరంగ విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్య
- కుమార్తె వ్యాఖ్యలను సురేఖ ఖండించాలని మల్లు రవి సూచన
- సురేఖ వివరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసిన మల్లు రవి

- మిగతా 2లో

## రూ.150కోట్ల నగదు బదిలీ..

### మరో వివాదంలో బీసీఐ చైర్మన్



**పెన్ పవర్ డెస్క్:** నల్సార్ విశ్వవిద్యాలయానికి సంబం ధించి ఓ నిర్ణయంతో ఇటీవల వార్తల్లో నిలిచిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బీసీఐ ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర మరో వివాదంలో చిక్కుకున్నారు. మిశ్ర ఆధ్వర్యంలో బీసీఐలో ఆర్థిక అవకతవకలు, అనుమానాస్పద

- మిగతా 2లో

## సెప్టెంబరు 1 నుంచి తమిళ సినిమాలు నో రిలీజ్...

- ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలపై థియేటర్ యాజమాన్యాలతో వివాదం
- ఎనిమిది వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని డిమాండ్
- నిర్మాతల మండలి కీలక ప్రకటన, షూటింగ్‌లకు ఇబ్బంది లేదు

- మిగతా 2లో



# రింతాడ ఆశ్రమ పాఠశాలలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం రింతాడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు, కూటమి నాయకుల సమక్షంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య పరిరక్షణతో పాటు స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లక్ష్యాలను విద్యార్థులు, సిబ్బందికి వివరించారు. పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొట్టడం శరభన్నదొర, డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, ఏపీవో రాంప్రసాద్, వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, కార్యదర్శి వంతల చంటిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# స్థానిక ఎన్నికల్లో వైసీపి జయభేరి మోగించాలి

- ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలి.
- మండల ముఖ్య నేతలు కార్యకర్తలు అభిమానులతో కీలక సమావేశం.
- వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 22.**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి జయభేరి మోగించాలని, వైసీపీ బలపరచిన అభ్యర్థుల గెలుపుకు పార్టీ శ్రేణులు సైనికులా పనిచేయాలని వైసీపీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. అరకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ అతిథి గృహంలో ముఖ్య నాయకులతో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం దిశ నిర్దేశం చేశామన్నారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాబోయే రోజులో జగనన్న 2.0 ముఖ్యమంత్రిగా చేసే దిశగా అడుగు వేయాలని, పార్టీ కార్యకర్తలంతా సమన్వయంతో సమిష్టిగా పని చేయాలనీ సూచించినట్లు ఆయన వెల్లడించారు. టీడీపీ చేసే ప్రలోభాలకు భయపడబోమని, జగనన్న అందరికి అండగా ఉంటారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపి ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపే దిశగా గ్రామ స్థాయిలో పనిచేయాలని పార్టీ నాయకులందరితో సమిష్టి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైసిపి మండల కార్యదర్శి ముక్కి రాంప్రసాద్, సీనియర్ నాయకులు గాసిరావు, రమేష్, జయదేవ్, కొండలరావు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వ్యవస్థను డిజిటలైజేషన్, పారదర్శకంగా రోగులకు సేవలు


- రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సేవలను సంజీవని కార్యక్రమం ద్వారా డిజిటలైజేషన్
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జి.వీర పాండ్యన్.



**అరకులోయ పెన్ పవర్ ఆగష్టు 22 :**ఆరోగ్య వ్యవస్థలో నూతన అధ్యాయం,రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సమాచార డిజిటలైజేషన్ ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని డిజిటలైజ్ చేస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం కింద రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి ఆరోగ్య వివరాలను డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయడం జరుగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జి వీర పాండ్యన్ వెల్లడించారు.
శనివారం ఉదయం అరకువ్యాలీ మండలం, గన్నెల పంచాయతీ, గన్నెల పిహెచ్ సి ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పీహెచ్ సి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ నిషాంతి . టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటులను పరిశీలించి, స్వర్ణ గ్రామ సచివాలయ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు . ముందుగా గిన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించి, నిర్వహణ ఏర్పాట్లును ప్రతి ఒక్క విషయాన్ని డాక్టర్లను, అధికారు లను వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలను అందించారు.
ఈ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వినూత్న ప్రక్రియలో భాగంగా డిజిటల్ చేసిన కార్యక్రమాన్ని గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి తక్షణ వైద్య సమాచారం,రోగుల గత వైద్య చరిత్ర, మందుల వివరాలు, మందుల లభ్యత, డాక్టర్ నిర్వహించిన వైద్య పరీక్షల నివేదికలు డిజిటల్ విధానంలో అందుబాటులో ఉండటం వల్ల వైద్యులు మరింత సమర్థవంతంగా సేవలు అందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.
రోగులకు మెరుగైన చికిత్స, నాణ్యతతో కూడిన వైద్యం, ఈ కార్యక్రమం కేవలం ఒక సాఫ్ట్‌వేర్ ప్రక్రియ మాత్రమే కాకుండా, రోగులకు లభించే వైద్య చికిత్స నాణ్యతను మరింత పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.
డిజిటలైజేషన్ వలన అత్యవసర సేవలు, మందుల సరఫరా, మందుల కొరత లేకుండా చూడటం, రవాణా ఆలస్యం ,డ్రైవర్ల లభ్యత సమస్యల వల్ల అత్యవసర వైద్య సేవలకు అవరోధం కలగకుండా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలియజేశారు.ఆసుపత్రులలో వైద్యుల పనితీరు, ఇతర సేవలు నిరంతర పర్యవేక్షణ తోపాటు రాష్ట్రంలోని ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు సమాచార మార్పిడి సులభతరం చేస్తూ, మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా నిపుణులైన వైద్యుల సలహాలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు.
వచ్చే వారం గౌరవ ముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా ప్రారంభంకానున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసిందని జిల్లా అధికారులందరూ వారికి కేటాయించిన పనులన్నీ త్వరతగా పూర్తి చేయాలని తెలిపారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెలిపేడ్ , ప్రజా నివేదిక ఏర్పాట్లు, పీహెచ్సీ సంబంధించిన వివరాలు, సి ఎం పర్యాటన ఏర్పాట్లను వివరిస్తూ అధికారులకు నిర్దేశించిన విధంగా జిల్లాకు సంబంధించిన వారి వారి శాఖల యొక్క ప్రగతి నివేదిక ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చూచించారు.ఈ పర్యటన కార్యక్రమంలో విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ దున్నదొర, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి భుజంగరావు, జిల్లా వైద్యారోగ్య అధికారి , వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ,పిడి డ్వామా, పిడి డిఆర్డిఎ, అటవీశాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, జిల్లా మండల స్థాయి అధికారులు, రెవిన్యూ వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటికి కొట్టుకుపోతున్న ఎం.బూషికొండ ప్రధాన రహదారి

## కాలువలు నిర్మించి రోడ్డుకు రక్షణ కల్పించాలని గ్రామస్తుల డిమాండ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయతీ ఎం.బూషికొండ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వర్షపు నీటి ప్రవాహానికి దెబ్బతింటోంది. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో కొండ ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వచ్చే వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించి, పలుచోట్ల రోడ్డు కొట్టుకుపోయి గోతులు ఏర్పడ్డాయి. శు క్రవారం కురిసిన భారీ వర్షానికి ఎగువ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వరద నీరు రావడంతో రహదారి మరింత దెబ్బతింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొంది. పరిస్థితిని గమనించిన స్థానిక యువకులు తాత్కాలికంగా రోడ్డుకు రక్షణగా కాలువలు తవ్వి నీటి ప్రవాహాన్ని మళ్లించారు.ఎం.బూషికొండ గ్రామానికి ఈ రహదారే ప్రధాన రాకపోకల మార్గమని గ్రామస్తులు తెలిపారు. రహదారి మరింత దెబ్బతినకముందే అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టడంతో పాటు, రోడ్డుకు ఇరువైపులా శాశ్వత డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. రహదారి నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్టర్‌కు సమాచారం అందించి, నాణ్యమైన మరమ్మతులు చేపట్టి భవిష్యత్తులో వర్షపు నీటితో రోడ్డు కొట్టుకుపోకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్తులు జర్త శంకరరావు, జర్త రాజారావు, జర్త ధారబాబు, కోపూరు తులసయ్య తదితరులు అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నిమ్మలపాలెం మెట్టవీధికి తాగునీటి కష్టాలు




కిలోమీటర్ దూరం పొలాల గట్లపై నడిచి నీటి సేకరణ

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగష్టు 22:**జీకేవీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని నిమ్మలపాలెం మెట్టవీధిలో తాగునీటి సమస్యతో పది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గ్రామంలో కొళాయిలు ఏర్పాటు చేసినప్పటికీ సక్రమంగా నీరు సరఫరా కావడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాగునీటి కోసం గ్రామస్థులు కిలోమీటర్ దూరంలోని ఊటగెడ్డ వద్దకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. పంట పొలాల గట్లపై నుంచి నడిచి నీటిని మోసుకురావాల్సి రావడంతో ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గట్లపై నడిచే సమయంలో పలుమార్లు కాలుజారి పడిపోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని గ్రామస్థులు తెలిపారు. గత్యంతరం లేక బురదనీటిని వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. తాగునీటి కోసం ఎక్కువ సమయం వెచ్చించాల్సి రావడంతో ఇంటి పనులు, వంట పనులు సక్రమంగా చేసుకోలేకపోతున్నామని, వ్యవసాయ పనులకు సకాలంలో వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సరఫరాను సక్రమంగా పునరుద్ధరించడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని నిమ్మలపాలెం మెట్టవీధి గ్రామస్థులు కోరుతున్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జీకేవీధి జడ్పీటీసీ పీఠం ఎవరికి?

## కూటమి పార్టీల్లో ఆశావహుల నిరీక్షణ




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగష్టు 22:**స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు మొదలవుతున్న నేపథ్యంలో జీకేవీధి మండలంలో జడ్పీటీసీ స్థానంపై రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. అధికార కూటమిలోని బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నుంచి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల పేర్లు తెరపైకి వస్తుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.కూటమి పొత్తులో జీకేవీధి జడ్పీటీసీ స్థానం ఏ పార్టీకి కేటాయిస్తారనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. బీజేపీ నుంచి బొండ్ల చిరంజీవి, జనసేన నుంచి గొర్లే వీరవెంకట్ టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. టీడీపీ నుంచి కూడా పలువురు ఆశావహులు ఉన్నట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు బొండ్ల చిరంజీవి మాట్లాడుతూ, గత జడ్పీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేసినప్పటికీ అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా విజయం సాధించలేకపోయామని తెలిపారు. అనంతరం కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యలపై తనవంతు కృషి చేస్తున్నానన్నారు.ప్రస్తుతం కూటమి అధికారంలో ఉన్న నేపథ్యంలో జీకేవీధి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం తనకు కల్పించాలని కోరుతున్నట్లు చిరంజీవి తెలిపారు. అయితే రిజర్వేషన్, కూటమి పొత్తు, పార్టీ అధిష్ఠానం నిర్ణయం ఆధారంగానే టికెట్ ఖరారవుతుందని పేర్కొన్నారు.పార్టీ అధిష్ఠానం ఎవరికి అవకాశం ఇచ్చినా కూటమి అభ్యర్థి విజయానికి కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జీకేవీధి జడ్పీటీసీ స్థానం ఎవరికి దక్కుతుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## మాతృభాష వాలంటీర్లకు గౌరవ వేతనం పెంచాలి

- పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వేతనం పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్
- గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవలందిస్తున్నా.. కనీస ఆదాయానికి నోచుకోని దుస్థితి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 22:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వారి మాతృభాషలో విద్యాబోధన చేస్తూ గిరిజన విద్యాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్న మాతృభాషా విద్యా వాలంటీర్ల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం తక్షణమే పెంచాలని గూడెం కొత్తవీధి మండల మాతృభాషా ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు, బొర్రామామిడి ఎంపీపీ పాఠశాల మాతృభాషా వాలంటీర్ గెమ్మెల లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో మాతృభాష తెలిసిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ, పాఠశాల విద్యకు--గిరిజన పిల్లల మాతృభాషకు మధ్య వారధిగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం మాత్రం వారి శ్రమకు, బాధ్యతలకు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల ధరలు, రవాణా ఖర్చులు, కుటుంబ పోషణ వ్యయాలు గణనీయంగా పెరిగాయని, ఇప్పటికే అందుతున్న గౌరవ వేతనం కనీస దినసరి కూలీ స్థాయికి కూడా చేరకపోవడం బాధాకరమని లక్ష్మణరావు పేర్కొన్నారు. నెలంతా పాఠశాలల్లో విద్యార్థులకు సేవలందిస్తున్న మాతృభాషా వాలంటీర్లకు కుటుంబాన్ని పోషించుకునే స్థాయిలో ఆదాయం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గిరిజన విద్యార్థులకు మాతృభాషలో విద్యాబోధన చేయడం వల్ల వారు పాఠ్యాంశాలను త్వరగా అర్థం చేసుకోవడంతో పాటు పాఠశాలపై ఆసక్తి పెంచుకుంటున్నారని ఆయన అన్నారు. గిరిజన విద్యలో మాతృభాషా వాలంటీర్ల పాత్రను గుర్తించి, వారి సేవలను ప్రభుత్వం గౌరవించాలని కోరారు.ప్రభుత్వం మాతృభాషా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, వాలంటీర్లకు ప్రస్తుత జీవన వ్యయాలకు అనుగుణంగా గౌరవ వేతనం పెంచాలని, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు. అలాగే మాతృభాషా వాలంటీర్ల సేవలకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు."గిరిజన పిల్లల భవిష్యత్తు కోసం మా వంతు బాధ్యతగా విద్యాబోధన చేస్తున్నాం. ప్రభుత్వం మా సేవలను గుర్తించి, కనీస జీవన ప్రమాణాలకు అనుగుణంగా గౌరవ వేతనం పెంచాలి. ఇది మా వ్యక్తిగత డిమాండ్ కాదు.. గిరిజన విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం" అని గెమ్మెల లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు.


## లకవరపేట స్వర్ణ సచివాలయంలో ఆగష్టు 24న పీజీఆర్ఎస్



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 22:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని గ్రామ సచివాలయాల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జీకేవీధి ఎంపీడీవో బీహెచ్‌పీ రమణబాబు తెలిపారు.ఈ నెల 24వ తేదీ సోమవారం లకవరపేట స్వర్ణ గ్రామ సచివాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి సమస్యలు, వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు.లకవరపేట పరిసర గ్రామాల ప్రజలు తమ సమస్యలు, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఎంపీడీవో రమణబాబు కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## పీవీటీజీ గ్రామాల అభివృద్ధిపై క్షేత్రస్థాయి పరిశీలన

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 22:** గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గృహ నిర్మాణాలు, మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించేందుకు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు జీకేవీధి మండలంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా వంచుల పంచాయతీ పరిధిలోని ఎల్లవరం, కట్టువీధి పీవీటీజీ గ్రామాలను సందర్శించి, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పీఎం జన్మన్ పథకం కింద చేపడుతున్న గృహ నిర్మాణాలు, నిర్మాణాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు, రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులపై వివరాలు సేకరించారు.పీవీటీజీ కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దేవదాసు కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామస్థులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.పీవీటీజీ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు గృహాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పర్యటనలో హౌసింగ్ ఏఈ విమల, వర్క్ ఇన్‌స్పెక్టర్లు సెగ్గే సూరిబాబు, చిట్టిపడాల్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి చల్లంగి అచ్యుత్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యం కొరకు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి వీర పాండ్యన్




**అరకులోయ పెన్ పవర్ ఆగష్టు 22:** ఆరోగ్యకరమైన జీవనానికి పరిసరాల పరిశుభ్రత ఎంతో దోహదం చేస్తుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి జి.వీర పాండ్యన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అరకు మండలం గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ నిషాంతి.టి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ లతో కలిసి సంయుక్తంగా కార్యక్రమం లో పాల్గొన్నారు.జిల్లాలో ఈ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర- కార్యక్రమం గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పి హెచ్ సి ఆవరణలో మొక్కలు నాటి, అధికారులు, ఉద్యోగులతో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర చెత్తతో కలపకుండా వేరు చేసి, నిర్దేశిత విధానంలో పారవేయాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిహెచ్ సీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచిన స్థానిక పంచాయతీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ ప్రాంతీయ చైర్మన్ సియ్యాది దొన్నుదొర, గ్రామ స్వర్ణలయాల నోడల్ అధికారి పిఎస్ కుమార్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరనింద, ఆత్మస్తుతి మానండి

ఆదివాసీ సంఘాలకు భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాబు హితవు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 22:** జీఓ నంబర్ 3 పునరుద్ధరణ కోసం పోరాడుతున్న ఆదివాసీ సంఘాలు పరస్పర విమర్శలు, పరనింద, ఆత్మస్తుతికి దూరంగా ఉండి ఐక్యంగా పోరాడాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు సూచించారు.స్థానిక గిరిజనులకు ఉపాధ్యాయ నియామకాల్లో శతశాతం రిజర్వేషన్ కల్పించే జీఓ నంబర్ 3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో దాని పునరుద్ధరణ కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీఓ నంబర్ 3ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీతో పాటు గిరిజన సలహా మండలి సభ్యులు శతశాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న కృషిని ఆదివాసీ ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. ప్రభుత్వం ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు.చర్చలకు వెళ్లిన సంఘాలను, వెళ్లని సంఘాలు విమర్శించడం సరికాదని, అందరి లక్ష్యం శతశాతం రిజర్వేషన్ సాధించడమేనని అన్నారు. పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యంగా ఉద్యమిస్తేనే ఫలితం త్వరగా సాధ్యమవుతుందని రాజబాబు పేర్కొన్నారు.

# డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు తెలుసుకోండి...!

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 22:** డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలను విద్యార్థులు తెలుసుకొని వాటి జోలికి వెళ్ళద్దని కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు హితబోధ చేశారు. శనివారం మండలంలోనికొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, భోజనం నాణ్యత, విద్యార్థుల సంక్షేమం మరియు బోధనా సిబ్బంది పనితీరును పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారిసమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్య మరియు కెరీర్ అవకాశాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, పిల్లలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు, మహిళలపై నేరాల నివారణ, డిజిటల్ భద్రత మరియు రోడ్డు భద్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందిస్తున్న: సిఐ**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని పోలీసు అధికారులు సూచించారు. ముఖ్యంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికలను జాగ్రత్తగా వినియోగించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.

విద్యార్థుల భద్రత, సంక్షేమం పట్ల పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక దృష్టి సారిస్తూ, పాఠశాలలు మరియు విద్యార్థులతో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంప ఎస్సై సిదరి శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ అంబటి నూకరాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాదారులపై కొయ్యూరు పోలీసుల ఉక్కుపాదం ...!

- ఇద్దరు అన్నదమ్ములు సెంట్రల్ జైలుకు తరలింపు...



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 22:** ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని దొడ్డవరం గ్రామానికి చెందిన మాగాపు చక్రవర్తి, మాగాపు గంగాధర్ ఇద్దరూ అన్నదమ్ములు. వీరిపై గతంలో పలు గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర సంబంధిత కేసులు నమోదయ్యాయి. పదేపదే గంజాయి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతూ, యువతను మాదకద్రవ్యాల వైపు ఆకర్షించే విధంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో వీరి కార్యకలాపాలను పోలీసులు గుర్తించారు.

ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా, గంజాయి అక్రమ రవాణా కార్యకలాపాలకు పాల్పడుతున్న వీరిపై చట్టపరమైన చర్యలు చేపట్టి, సంబంధిత నిర్బంధ ఉత్తర్వుల మేరకు మాగాపు చక్రవర్తి, మాగాపు గంగాధర్‌లను సెంట్రల్ జైలు, విశాఖపట్నంకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ...

మండలంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు మరియు సరఫరాకు పాల్పడే వారికి ఇది స్పష్టమైన హెచ్చరిక. గంజాయి వ్యాపారాన్ని కొనసాగిస్తూ యువత భవిష్యత్తును నాశనం చేసే వారిపై పోలీసులు ఎటువంటి ఉపేక్ష చూపరు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై అందుబాటులో ఉన్న చట్టపరమైన అన్ని మార్గాలను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులకు సహకరించే వారు, వారికి ఆశ్రయం కల్పించే వారు, రవాణా లేదా ఇతర విధాలుగా సహకరించే వారిపైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొయ్యూరు మండల ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:

గంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి.మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేయాలి అన్నారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారికి కొయ్యూరు పోలీసుల హెచ్చరిక --- చట్టం నుండి తప్పించుకునే అవకాశం లేదు అని ఈ సందర్భంగా కొయ్యూరు పోలీసులు హెచ్చరించారు.

# ఏకలవ్య పాఠశాలలో ఇదేమి దుర్గంధ మయ్యా... !

- పాఠశాల నీరు రోడ్డుపైకి వదలడంతో వాహనదారులు ఇబ్బందులు...
- సమస్య పరిష్కరించకపోతే రోడ్డును దిగ్బంధం చేస్తాం...
- అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి" పోట్టిక సత్యనారాయణ"

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 22:** కోట్లాది నిధులతో హంగు ఆర్భాటాలతో బాలారంలో నిర్మించిన ఏకలవ్య పాఠశాల పుణ్యమా అంటూ రహదారిపై ప్రయాణించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏకలవ్య పాఠశాలలో ఉపయోగించే నీటినంతటని రోడ్డుపైకి వదలడంతో మురికి గుంతగా మారి దుర్గంధమైన వాసన వెదజల్లడంతో ఆ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆ గుంతలో ఇప్పటికే అనేకమంది ప్రయాణికులు అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. కొట్ల కుమ్మరించి పాఠశాల భవనాలు నిర్మించారు తప్పితే వాటిలో విద్యార్థులు ఉపయోగించే నీరు ప్రవహించే మార్గాన్ని చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ దుస్థితి ప్రయాణికులకు ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై గతంలో అనేకసార్లు పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన ఏటువంటి స్పందన కానరావడం లేదన్నారు. సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి ఏకలవ్య పాఠశాల నుండి ప్రవహించే నీరు ప్రాంతంలో కల్వర్టు నిర్మించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

**సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేపడతాం:**

కొయ్యూరు మండలం బాలలం లో నిర్మించిన ఏకలవ్య పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణతో చోద్యం నుండి బాలారం వెళ్లే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ దుర్గంధ వాసనలో పీల్చుకుంటూ వెళ్ళవలసిన దయనీయ పరిస్థితి ఆ ప్రాంత ప్రజలకు ఏర్పడిందని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి పుట్టక సత్యనారాయణ విమర్శించారు. ఇప్పటికే యాజమాన్యం అధికారులు దృష్టికి ఈ సమస్య తీసుకొా వెళ్లిన స్పందించకపోవడం సోషనీయమని అన్నారు. అయితే ఈ సమస్య సాధ్యమైనంత వరకు పరిష్కరించకపోతే బాలరం రహదారిని కలసి



వచ్చే అన్ని పార్టీలతో పాటు ప్రజాసంఘాలు తోదిగ్బంధం చేస్తామని సత్యనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గంజాయి అక్రమ రవాణా, విక్రయా,అలవాటుపడిన చట్టరీత్య నేరం...!

- అలాంటి నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు...
- కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు హెచ్చరిక

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 22:**కొయ్యురు మండలం లోని గాంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడుతూ పదేపదే నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిపై అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసుల ప్రతిపాదనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిడి యాక్ట్ 1988లోని సెక్షన్ 3(1) కింద నిరోధక నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసింది.

నిర్బంధితులు వివరాలు:

మగాపు చక్రవర్తి అలియాస్ చక్రి, వయస్సు 32 సంవత్సరాలు, తండ్రి పేరు ఆంజనేయులు, వృత్తి జీప్ డ్రైవర్, దొడ్డవరం గ్రామం, మర్రివాడ పంచాయతీ, కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా.

మరియు ఇతని సోదరుడు అయిన

మాగాపు గంగాధర్

ఇద్దరు అన్నదమ్ములు,

పదేపదే గాంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతూ, యువతను మత్తు పదార్థాల బారిన పడేలా చేసి సమాజానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్న ఇలాంటి అలవాటుపడిన గాంజాయి నేరస్థులపై పోలీసులు ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

నేర కార్యకలాపాలను అరికట్టడం, గాంజాయి అక్రమ రవాణా గొలుసును విచ్ఛిన్నం చేయడం, ముఖ్యంగా యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా పీడి యాక్ట్ కింద నిరోధక చర్యలు కొనసాగుతాయి అని తెలిపారు.

ప్రభుత్వం జారీ చేసిన నిరోధక నిర్బంధ ఉత్తర్వుల మేరకు మగాపు చక్రవర్తిని జైలుకు తరలించినట్లు కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

కొయ్యూరు మండల ప్రజలకు పోలీసుల స్పష్టమైన హెచ్చరిక:

గాంజాయి కొనుగోలు, రవాణా, నిల్వ, విక్రయం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని,

చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ వంటి నిరోధక చట్టాలను కూడా అమలు చేస్తాము అని హెచ్చరించారు.

గాంజాయి రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలి. గాంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి.సమాచారమిచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని ఈ సందర్భంగా ప్రజలకుపోలీసులు విజ్ఞప్తి చేశారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## దేశీయ విత్తనాల రాఖీలనే వినియోగించాలి

- గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జె.వి. రత్నం పిలుపు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 22 :**దేశీయ విత్తనాలతో తయారు చేసిన రాఖీలను మాత్రమే వినియోగించాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జె.వి. రత్నం పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మద్దిలపాలెంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థలో ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన దేశీయ విత్తనాల రాఖీల తయారీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జె.వి. రత్నం మాట్లాడుతూ.. ఒక్కసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ రాఖీలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్లాస్టిక్‌తో తయారు చేసిన రాఖీల వల్ల పర్యావరణంతో పాటు సమస్త జీవరాశికి హాని కలుగుతుందని పేర్కొన్నారు. “జీవరాశితో ఉన్నది ఒక్కటే భూగోళం అనే విషయాన్ని మరవకూడదు. సమస్త జీవరాశిని పరిరక్షించడం మానవాళి బాధ్యత” అని అన్నారు.గత ఏడాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం విత్తనాల రాఖీల వినియోగాన్ని ప్రోత్సహించారని ఆయన గుర్తుచేశారు. కంపెనీలు తమ లాభాల కోసం కృత్రిమ రంగులు, ప్లాస్టిక్ తదితర పదార్థాలతో ఆకర్షణీయమైన రాఖీలను తయారు చేస్తున్నాయని, వాటి వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుత పర్యావ రణ పరిస్థితుల్లో ప్లాస్టిక్ రహిత రాఖీలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని జె.వి. రత్నం కోరారు.

ఈ కార్యక్రమంలో అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, యాక్షన్ ఏడు సంస్థ ప్రతినిధి ఐ. కృష్ణకుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో సమన్వయకర్త జె. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని దేశీయ విత్తనాలతో రాఖీలను తయారు చేశారు.

## గుక్కోర కంపెనీతో యువతకు ఉపాధి అవకాశాలు

- గుక్కోర కంపెనీ రిటైల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రారంభించిన సన్యాసమ్మ.
- మహిళలకు నైపుణ్యాభివృద్ధి అభివృద్ధి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 22.**గుక్కోర కంపెనీ రిటైల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థద్వారా యువతకు, మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుందని ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ తెలిపారు. శనివారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సన్యాసమ్మ నూతనంగా ఏర్పాటు చేసిన గోక్కోర రిటైల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన మరియు నాణ్యమైన వస్తువులు, అలాగే గృహానికి నిత్యవసర సరుకులు, గ్రోసరీ, పర్సనల్ కేర్, ఎలక్ట్రానిక్, బేబీ కిడ్స్, యాప్ లో ఆన్లైన్ చేసుకుంటే ప్రతి పంచాయతీలో వారి గ్రామాల్లో సంస్థ ప్రతినిధులు అందజేయటమే ఈ గుక్కోర కంపెనీ లక్ష్యమని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సీఈవో గుక్కోర డిస్ట్రిక్ట్ మేనేజర్ రత్నకుమారి, పాడి అప్పన్న, లబుడు ప్రకాష్, వి హరిప్రసాద్, కొర్ర సుందర్రావు, గంపరాయి బాలకృష్ణ, సింగ్రం రామారావు, బొడ్డలి రాంబాబు, కిల్లో మోహన్, జి రాజారావు పాల్గొన్నారు.

## మామిడి చంద్రరావును పరామర్శించిన వైసీపీ నాయకులు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 22:** మాజీ జెడ్పీటీసీ, సీనియర్ నాయకుడు మామిడి చంద్రరావును వైసీపీ పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, నియోజకవర్గ వైసిపి కోశాధికారి మాజీ సర్పంచు కుందేరి రామకృష్ణ,వైస్ ఎంపీపీ పరామర్శించారు. ఆయన స్వగ్రామానికి వెళ్లిన నాయకులు మామిడి చంద్రరావును కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పెద్దలైన మామిడి చంద్రరావు ఆశీస్సులు తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ,ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాడలరేవు మత్స్యకారుల కోసం గాలింపు కొనసాగించాలి

**ట్రాన్స్పాండర్లు, లైసెన్సులు, బీమా విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి వాసుపల్లి జానకిరామ్**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 22. :**

కోనసీమ జిల్లా అల్లవరం మండలం వాడలరేవు నుంచి ఆగస్టు 3న సముద్రంలోకి వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్య కారుల కోసం గాలింపు చర్యలను కొనసాగించాలని ఈస్ట్ కోస్ట్ మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ డిమాండ్ చేశారు.ఫైబర్ బోటు కావడంతో సముద్ర ప్రవాహాలు, గాలుల ప్రభావంతో బోటు మరింత దూరం వెళ్లే అవకాశం ఉన్నందున విస్తృత ప్రాంతంలో, ఎక్కువ రోజుల పాటు గాలింపు చేపట్టాలని కోరా రు. ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీతో సమన్వయం పెంచాలని అన్నారు.వాడలరేవు ఘటనపై మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సహకారంతో కేంద్ర హోంశాఖ, రక్షణశాఖలకు లేఖలు పంపినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి కోస్ట్ గార్డ్, నేవీ ద్వారా గాలింపు చర్యలు కొనసాగించడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాన్స్పాండర్లు తప్పనిసరి

వాడలరేవు నుంచి గల్లంతైన బోటుకు ట్రాన్స్పాండర్ లేదని పేర్కొంటూ, ప్రతి ఫిషింగ్ బోటుకు పనిచేసే ట్రాన్స్పాండర్‌ను తప్పనిసరిగా అమర్చాలని డిమాండ్ చేశారు. సాంకేతిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

లైసెన్సులు, బీమాపై చర్యలు

వాడలరేవులోనే సుమారు 40 ఫిషింగ్ బోట్లకు లైసెన్సులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. లైసెన్సుల మంజూరులో అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని సుమారు 8 లక్షల మంది మత్స్యకారుల్లో సుమా రు 2 లక్షల మందికే బీమా కవరేజ్ ఉందని పేర్కొంటూ, అర్హులందరికీ వెంటనే బీమా కల్పించాలని కోరారు. ఫిషింగ్ బోట్లకు కూడా ప్రత్యేక బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

“మత్స్యకారుల ప్రాణాలు రాజకీయాలకు అతీతం. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. వాడలరేవు నుంచి గల్లంతైన ఏడుగురు మత్స్యకారులు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం. వారి ఆచూకీ లభించే వరకు గాలింపు కొనసాగించాలి” అని వాసుపల్లి జానకిరామ్ స్పష్టం చేశారు.

## విశాఖలో ముగిసిన బ్రిక్స్ యువజన మంత్రుల సమావేశం

**యువత భాగస్వామ్యంపై సంయుక్త ప్రకటనకు ఆమోదం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 22 :** విశాఖపట్నంలో శనివారం నిర్వహించిన బ్రిక్స్ యువజన మంత్రుల సమావేశం విజయవంతంగా ముగిసింది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే, యువజన వ్యవహారాల శాఖ కార్యదర్శి సునీల్ పాలీవాల్ పాల్గొన్నారు.బ్రిక్స్ దేశాల్లో యువత సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, అభివృ ద్ధి ప్రక్రియలో యువతను భాగస్వాములను చేయడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అనంతరం బ్రిక్స్ యువజన మంత్రుల సంయుక్త ప్రకటనకు ఆమోదం తెలి పారు.విద్య, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, యువ పారిశ్రామికవే త్తలను ప్రోత్సహించడం, సైన్స్–టెక్నాలజీ–ఇన్నోవేషన్, సామాజిక సేవలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, ఆరోగ్యం, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ, యువజన మార్పిడి కార్య క్రమాలు, యువత భాగస్వామ్యం వంటి అంశాలకు సంయుక్త ప్రకటనలో ప్రాధాన్యం ఇచ్చారు.

యువతే భవిష్యత్ భాగస్వాములు

సమావేశంలో మంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో యు వత కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. రాజకీయ నేప థ్యం లేని లక్ష మంది యువ నాయకులను తయారు చేయా లనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పలు కార్యక్ర మాలు చేపట్టినట్లు తెలిపారు.యువత కోసం ప్రారంభించిన ‘మై భారత్’ వేదికలో ఇప్పటికే 2.5 కోట్ల మందికి పైగా యువ త నమోదు చేసుకుని స్వచ్ఛంద సేవ, అభ్యాసం, నాయక త్వం, పౌర భాగస్వామ్యంలో పాల్గొంటున్నారని చెప్పారు.

“యువతను కేవలం లబ్ధిదారులుగా కాకుండా భవిష్యత్తును నిర్మించే భాగస్వాములుగా చూడాలి. యువత భాగస్వామ్యం నుంచి యువత భాగస్వామ్య నాయకత్వం వైపు, సంప్రదిం పుల నుంచి సహసృష్టి వైపు ముందుకు సాగాలి” అని మాండవీయ పేర్కొన్నారు.

‘ఏక్ పెడ్ మా కే నామ్’ కార్యక్రమం

సమావేశానికి హాజరైన బ్రిక్స్ దేశాల ప్రతినిధులు ‘ఏక్ పెడ్ మా కే నామ్’ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ తమ తల్లుల గౌరవార్థం ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ప్రతినిధులను ఆకట్టుకుంది.అనంతరం ప్రతినిధులు విశాఖ సమీపంలోని చారిత్రక తోట్లకొండ బౌద్ధ ఆరామాన్ని సంద ర్శించారు. భారతదేశ ప్రాచీన నాగరికత, శాంతి, సామరస్యం,



సాంస్కృతిక మార్పిడి సంప్రదాయాలను ఈ సందర్భంగా ప్రతినిధులు తెలుసుకున్నారు.

యువత అభివృద్ధికి ప్రాధాన్యం

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఆగస్టు 19, 20 తేదీల్లో జరిగిన బ్రిక్స్ యువజన సదస్సు, యువజన మండలి సమావేశాల అనంతరం విశాఖలో మంత్రుల సమావేశం జరిగింది. యువ తకు అవకాశాలను విస్తరించడం, యువత ఆధ్వర్యంలోని కార్యక్రమాలను ప్రోత్సహించడం, యువ పారిశ్రామికవేత్తలను తయారు చేయడం, అంతర్జాతీయ స్థాయిలో యువత మధ్య సహకారాన్ని పెంచడం వంటి అంశాలపై చర్చించారు.

భారత్ 2026 బ్రిక్స్ అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సమావేశాలు జరిగాయి. “బిల్డింగ్ ఫర్ రెసిలియెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టైనబిలిటీ” అనే థీమ్‌కు అనుగుణంగా యువత సహకారాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు.

దక్షిణాఫ్రికా, యూఏఈ మంత్రులతో ద్వైపాక్షిక చర్చలు

సమావేశం అనంతరం మన్‌సుఖ్ మాండవీయ దక్షిణాఫ్రికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతినిధులతో ద్వైపాక్షిక సమా వేశాలు నిర్వహించారు. యువజన వ్యవహారాలు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, డిజిటల్ వేదికల ద్వారా యువత భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించారు.యువత మార్పిడి కార్యక్రమాలు, సామర్థ్య నిర్మాణం, సంస్థాగత సహకారం ద్వారా భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు అవకాశాలను పరిశీలించారు.

విశాఖలో జరిగిన బ్రిక్స్ యువజన మంత్రుల సమావేశం ద్వారా బ్రిక్స్ దేశాల మధ్య యువత సహకారానికి మరింత బలమైన పునాది ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 22**: జిల్లా ప్రజలకు వైద్య సేవలు వేగంగా, సులభంగా అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా పాడేరు జీజీహెచ్‌ను ఆయన సందర్శించి ఆసుపత్రిలోని వైద్య సేవలు, మౌలిక వసతులను పరిశీలించారు.ఆసుపత్రిలోని ఓపీ విభాగాన్ని సందర్శించి ఏబీహెచ్ఏ (అభా) ద్వారా జరుగుతున్న ఓపీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. రోగులకు అందుబాటులో ఉన్న మందులు, వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.రోగులకు అవసరమైన వైద్య సేవలు, రక్త పరీక్షల నమూనాల సేకరణ, మందులు, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ, పారిశుధ్య సేవలను పరిశీలించిన ఆయన నిర్వహణను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట సిబ్బంది సంఖ్యను పెంచాలని, రోగులకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన నిధుల అంశంపై జిల్లా కలెక్టర్ నిషాంతితో చర్చించారు. ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా నిధులు సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంతి.టి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, పాడేరు ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, ఆర్ఎంవో డాక్టర్ జి. సందీప్ చక్ర, డీడీవో ఆర్. అనూప్ శశిధర్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, పరిపాలనా సిబ్బంది, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టాని పగడ్బందీగా అమలు చేయాలి.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 22 పెన్ పవర్.**మండలంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కు 1/70 చట్టం పగడ్బందీ అమలు చేయాలని గిరిజన సంఘ నాయకులు మండల అధ్యక్షుడు పిడ్డిక ప్రకాష్ రావు కార్యదర్శి పువ్వల తిరుపతిరావు శనివారం నాడు స్థానిక తాసిల్దార్ కు ఫిర్యాదుచేశారు.ఈ మేరకు తిరుపతిరావు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ,గుమ్మలక్ష్మీపురం మండలంలో స్థానికంగా వున్నా కారణమన్ నాగమణి భూమి వైటిసిప్రాంగణంలో సుమారుగా రెండున్నర ఎకరాలు కలిసి ఉందని ఆ భూమిను తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తుందన్నారు.అందుకుగాను గిరిజన సంఘ నాయకులు ఆ భూమి పూర్తిగా ప్రభుత్వానికే చెందిందని భూమిపై ఎవరికి హక్కులు లేవని 1/70 చట్టాన్ని విరుద్ధంగా ఆ భూముల్ని ఎవరికీ పంచిపెట్టకూడదని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశామన్నారు.చట్టాలకు విరుద్ధంగా చర్యలు తీసుకుంటే గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున ప్రజానీకంతో పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటన నేడు

ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 23:** పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటన కార్యక్రమాన్ని ఆదివారం అన్ని పంచాయతీ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు గూడెంకొత్తవీధి ఎంపీడీవో బీహెచ్వీ రమణబాబు తెలిపారు.పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సంబంధిత సచివాలయాల్లో పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఆయా పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ముసాయిదా జాబితాపై ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతరులు తమ అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ఈ నెల 26వ తేదీలోపు ఎంపీడీవోకు తెలియజేయాలని సూచించారు.ప్రజల నుంచి అందే అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కాబట్టి ముసాయిదా ప్రకటన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, పెద్దలు పాల్గొని పోలింగ్ కేంద్రాలపై తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు.

## రంపయర్రంపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన షేక్ మగ్దూం రఫీ



**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 22:-** తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మగ్దూం రఫీ ఆర్థిక సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచినీటి సమస్యను గుర్తించి పరిస్కరించారు. షేక్ మగ్దూం రఫీ తన సొంత డబ్బులు వెచ్చించి వేయించిన మంచినీటి కుళాయిలు ను తెలుగుదేశం పార్టీ నాయకులు సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మంచినీటి కుళాయిలు ఓపెన్ చేయటం జరిగింది. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు సత్యం వెంకటేశ్వరరావు (పెద్దబ్బులు)నారా ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు కె అబ్బులు,ఉపాధ్యాయలు పెడిరెడ్ల రాజు,కె లక్ష్మీ నారాయణ,డి కిరణ్ బాబు,పీడీ రామకృష్ణ,పి సుబ్బారావు మొదలగువారు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సమరిటన్స్ ఫర్ ది నేషన్ తోడ్పాటు





**చింతూరు, పన్ పవర్ ఆగస్టు 22:** గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో సమరిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలం లచ్చిగూడెం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను రూ.2 లక్షల వ్యయంతో పునరుద్ధరించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రెండు మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ పనులు, తరగతి గదుల మరమ్మతులు, పెయింటింగ్‌తో పాటు విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా గోడలపై విద్యా సంబంధిత చిత్రలేఖనాలు ఏర్పాటు చేశారు. దీంతో పాఠశాలకు మరింత ఆకర్షణీయమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కీర్తి, గ్రామస్థులు, సమరిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకులు పి. రామ్ కుమార్, సంస్థ బృంద సభ్యులు దామోదర్, చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పి. రామ్ కుమార్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తుకు మంచి విద్యా వాతావరణం బలమైన పునాది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడవచ్చు. ఈ లక్ష్యంతో మా సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంది అని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల అభివృద్ధికి సమరిటన్స్ ఫర్ ది నేషన్ చేస్తున్న కృషిని గ్రామస్థులు అభినందించారు.

# మార్కులతో పాటు నైతిక విలువలే

- విద్యార్థుల భవితకు పునాది
- మహిళా సాధికారతతోనే సమాజం, దేశం పురోగతి ఎమ్మెల్యే గణబాబు




**ములగాడ, పెన్ పవర్, ఆగస్టు 22 :**మార్కులతో పాటు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థులు ప్రాధాన్యం ఇవ్వాలని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయు డు గణబాబు అన్నారు. మహిళా సాధికారత సాధించి నప్పుడే సమాజం, దేశం మరింత పురోగమిస్తాయని పేర్కొ న్నారు.మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కళాశాల 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వ హించిన స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థినులు, కళాశాల యాజమాన్యాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.గత ఐదు దశాబ్దాలుగా నాణ్యమైన విద్యతో పాటు సేవాభావం, నైతిక విలువలను విద్యార్థినుల్లో పెంపొందిస్తున్న సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల సేవలు అభినందనీయమన్నారు. "మార్కులు కెరీర్‌ను ఇస్తే.. విలువలు జీవితానికి అర్థాన్ని ఇస్తాయి. విద్య జ్ఞానాన్ని అందిస్తే.ఉన్నత వ్యక్తిత్వం గౌరవాన్ని తెస్తుంది" అని అన్నారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో తమను తాము బలో పేతం చేసుకోవాలని, ఎవరి మీద ఆధారపడకుండా జీవి తంలో ముందుకు సాగాలని గణబాబు సూచించారు. వైఫ ల్యాలకు భయపడకుండా వాటిని విజయానికి తొలి మెట్లుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు.క్రమశిక్షణ, సమయపా లన, దయాగుణం, నాయకత్వ లక్షణాలను పెంపొందిం చడంలో మిషనరీ విద్యాసంస్థల పాత్ర విశిష్టమైనదని ఆయన పేర్కొన్నారు. తన విద్యాభ్యాసం కూడా ఇలాంటి వాతావర ణంలోనే సాగిందని గుర్తుచేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో సుపీరియర్ జనరల్ రెవ. సిస్టర్ పౌలిన్ అగస్టీన్, రెవ. సిస్టర్ షాలిని, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ క్యాథరిన్, డీవీఈవో పి. ఉమారాణి, ఆర్ఐవో పి. మురళీధర్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థినులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

## నేడే ఎన్నికల పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితా విడుదల




- అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు మూడు ముఖ్యమైన ప్రదేశాల్లో జాబితా విడుదల.
- ముంచంగిపుట్టు మండల అభివృద్ధి అధికారి, జిల్లా సహాయ ఎన్నికల అధికారి కే ధర్మారావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 22.**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం 23 ఆగస్టు 2026 న 2వ సాధారణ ఎన్నికల గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితాను అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయం నందు మూడు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రచురణ చేస్తున్నట్లు ఎంపీడీవో మరియు జిల్లా సహాయ ఎన్నికల అధికారి కె ధర్మారావు పేర్కొన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటన ప్రకారం.. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు స్వీకారణకు చివరి తేది 26 ఆగస్టు 2026. అభ్యంతరాలు పరిశీలన పిదప జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అల్లూరి సీతారామరాజు జిల్లా వారి ఆమోదం కొరకు 29 ఆగస్టు 2026 తేదీన పంపించడం జరుగుతుంది. అల్లూరి జిల్లా కలెక్టర్ ఆమోదంతో గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రముల తుది జాబితాను 31 ఆగస్టు 2026న అన్ని గ్రామ పంచాయతీలలో పైన తెల్పిన ప్రదేశాల్లో ప్రచురించడం జరుగుతుంది. మండలంలో 23 గ్రామ పంచాయతీలకు గాను 228 వార్డులుకు 228 పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితా సిద్ధం చేసి పంచాయతీ అభివృద్ధి అధికారులకు అందజేయడమైనదని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ విషయంపై మండలంలో గల అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేసి మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం సమావేశం ఏర్పాటు చేశామని, సమావేశంలో టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి కొర్ర త్రినాథ్, తదితరులు పాల్గొనట్లు ఎంపీడీవో వెల్లడించారు.

## గోకవరం అధికారులరా మీ పరిపాలనకు హ్యాట్సాఫ్.. ఐదు కుటుంబాలకు దారి చూపండి



- కోర్ట్ ఆదేశాలు దిక్కరించి ఫెన్సిన్ ఆ....
- లేని కోర్టు ఆదేశాలు చూపిస్తూన్న జిల్లా పంచాయతీ అధికారులు.
- సూపరో సూపర్....బదిరెడ్డి రెడ్డియ్య ఆవేదన.






**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 22:-**తమ ఇంటికి వెళ్లేందు కు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదే గ్రామానికి చెందిన బదిరెడ్డి రెడ్డియ్య అలియాస్ రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని ఆరోపిస్తూ మీడియాను ఆశ్రయించారు దిగోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బదిరెడ్డి రాంబాబు మాట్లాడుతూ గోకవరం అధికారులరా మీ పరిపాలనకు హ్యాట్సాఫ్. ఐదు కుటుంబాలకు దారి చూపండి కోర్ట్ ఆదేశాలు దిక్కరించి ఫెన్సిన్ ఆ....లేని హైకోర్టు ఆదేశాలు చూపిస్తూన్న జిల్లా పంచాయతీ అధికారులు ఎండర్స్మెంట్ సూపరో సూపర్....బదిరెడ్డి రెడ్డియ్య ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారుల తీరును ఎండ గట్టారు.తంటికొండ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే మార్గం ఆక్రమణకు గురైందని, వెంటనే ఆక్రమణ తొలగించి ఐదు కుటుంబాలకు రాకపోకలకు దారి కల్పించాలని కోరారు మంచినీటి చెరువుకు సంబంధించిన స్థలంలో ఆక్రమణ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు.ఒక వ్యక్తి పలుకుబడితోనే జరుగుతుంది అని గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకుండా నీరుగార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టు తీర్పులు తనకు అనుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రాంబాబు తెలిపారు. నకిలీ పత్రాలతో ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఇందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.
ఐదు కుటుంబాల రాకపోకలకు మార్గం కల్పించేలా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని రాంబాబు కోరారు. ఈ అధికారుల దౌర్జన్యం పై కోర్ట్ దిక్కారంగా పరిగనించి పిటిషన్ వేస్తానని బదిరెడ్డి రెడ్డియ్య అన్నారు. అసలు ఆ భూమి ఎవరిది? ఆ భూమి సర్వే నెంబర్ ఎంత వారికి ఆ భూమి ఎలా వచ్చింది ? ఇప్పుడు ఎవరు స్వాధీనంలో ఉంది దీనికి సంబంధించి మొత్తం రికార్డ్ అంతా నా దగ్గర ఉందని 100 గజాల స్థలాన్ని 196 గజాలుగా ఎలా చూపిస్తున్నారని ఈ అధికారులకు అర్థం కావడం లేదా అంటూ ఆయన ప్రశ్నించాడు. ఇది ప్రభుత్వ భూమి అనే గతంలో మండల సర్వే స్పష్టంగా సర్వే చేసి ఎఫ్ఎం తో సహా రిపోర్టు ఇచ్చాడని దాన్ని చూపిస్తున్న ప్రస్తుత అధికారులు మాకు ఆ రిపోర్టు లతో సంబంధం లేదు మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటూ దౌర్జన్యంగా పోలీసులను పెట్టి ఆక్రమణ దారులకు వత్తాసు పలకడం ఏమిటని ఆయన ప్రశ్నించ్చాడు. రెవెన్యూ అధికారులకు ఇది రెవిన్యూ భూమా యాజమాన్యపు బొమ్మ పంచాయితీ భూమా నీటిపారుదల శాఖ భూమా అనేది తెలియజేయాలి కదా అలాంటి వ్యక్తులు ఏం చేస్తున్నారని రెండు పర్యాయాలు కోట్లు తమకు అనుకూలంగా తీర్పులు ఇచ్చిన ఆ తీర్పును లెక్కచేయకుండా జిల్లా పంచాయతీ అధికారులు తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వడం పైన కూడా కోర్టుదిక్కర నేరంగా పరిగణించాలని హైకోర్టు ఆదేశాలు అన్నట్లు తప్పుడు రిపోర్టు చూపిస్తున్నట్లు అనుమానంగా ఉందని ఈ అనుమానం అవునా కాదా అనేది హైకోర్టులోనే నిర్ధారణ చేసుకుంటానని ఒకవేళ అది తప్పుడు రిపోర్టు అయితే అలాంటి రిపోర్ట్ ఇచ్చిన అధికారుల్ని సస్పెండ్ చేయాలని ఒకవేళ నేను వాదిస్తున్న వాదనలో తప్పు ఉంటే నాకు ఇక్కడ ఉన్న జిరాయితీ భూమిని కూడా ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధమని సవాలు విసిరాడు.

## బీసీలను కించపరిచిన దాడిశెట్టి రాజా క్షమాపణ చెప్పాలి

**ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు 22:**వైసిపి నాయకుడు రాజా దాడిశెట్టి రాజా బీసీలపై అనుచితంగా మాట్లాడి కించపరిచిన విధానంపై బీసీలకు క్షమాపణ చెప్పాలని
ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బి సి నాయకులు అంకం గోపి, మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, మరి కుర్తి రవి యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడారు.
ఈ సందర్భంగా అంకం గోపి మాట్లాడుతూ , రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా దాడిశెట్టి రాజా మాట్లాడాన్ని ఖండిస్తున్నామన్నారు. నిన్న మొన్నటి వరకు కొల్లి మురళి, కొల్లి శ్రీను, కుటుంబాలను అనుచరులుగా తెప్పించుకొని చేసుకొని లబ్ధి పొందిన రాజా రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదుగుతున్న వారిపై అనుచితంగా మాట్లాడటం సరికాదన్నారు. దాడిశెట్టి బేషరత్తుగా కొల్లి మురళి కుటుంబానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద ఎత్తున బీసీలు ఉద్యమానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు. నరేష్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి లో ఉన్నంతకాలం కొల్లి మురళి కుటుంబానికి దాడిశెట్టి రాజాకు సత్సంబంధాలు ఉండేవని ఇటీవల స్వతంత్రంగా కొల్లి మురళి మాజీ ముఖ్యమంత్రి జగన్ కలవడం తో దాడిశెట్టి రాజా అతనిపై కక్ష పెంచుకొని అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో బీసీల పట్ల రాజాకు గౌరవభావం లేదని కొల్లి మురళి కుటుంబానికి క్షమాపణ చెప్పకపోతే వచ్చే ఎన్నికల్లో రాజాకు బీసీలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం తలపెడతామన్నారు.
రవి యాదవ్ మాట్లాడుతూ రాజకీయాల్లో కులమతాలతీతంగా వ్యవహరించాల్సిన దాడిశెట్టి రాజా ఒక బీసీ సామాజిక వర్గం పట్ల అనుచితంగా మాట్లాడటం బీసీల మనోభావాలు మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. క్షమాపణ చెప్పాలని లేదంటే దాడిశెట్టి ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కందిరెల్లి సత్యనారాయణ , సూరారపు శ్రీను, కందిరెల్లి సత్తిబాబు, కొత్తల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రామచంద్రపురం, పెన్ పవర్,ఆగస్టు 22:** రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కూటమి పార్టీల సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

రామచంద్రపురం పట్టణంలోని 16వ వార్డులో మున్సిపల్ ఆడిటోరియం వద్ద రూ.10 లక్షల జనరల్ ఫండ్స్‌తో నిర్మించనున్న జీఐ షెడ్ నిర్మాణ పనులకు వాసంశెట్టి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజు, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవల్లి శివ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని 1వ వార్డు కొత్తూరులో రూ.10 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని వాసంశెట్టి సత్యం తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మంత్రి వాసంశెట్టి సుభాష్ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అత్యవసరమైన అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చేందుకు మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత రెండేళ్లలో రామచంద్రపురం పట్టణంలోనే సుమారు రూ.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వాసంశెట్టి సత్యం తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల రంగాల్లో పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి రామచంద్రపురం నియోజకవర్గాన్ని సుందరంగా, పరిశుభ్రంగా, ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధినే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వాసంశెట్టి సత్యం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, వార్డు నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ ఏఈ సునీల్,సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


# పరిశుభ్రతే కాకినాడ ప్రగతికి సోపానం






- ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర లక్ష్యం సాకారం
- రూ.1.57 కోట్లతో నూతన టిప్పర్లు, అధునాతన యంత్ర పరికరాలు అందుబాటులోకి
- స్వచ్ఛత కార్యక్రమంలో టిప్పర్ల ప్రారంభం.. పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, వస్త్రాల పంపిణీ

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 22:** ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. పరిశుభ్రతే కాకినాడ ప్రగతికి సోపానమని, నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ నగరంలోని ఆనంద భారతి గ్రౌండ్‌లో కాకినాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు ఏర్పాటు చేసిన నూతన టిప్పర్లను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణకు అవసరమైన పనిముట్లు, వస్త్రాలను అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

**రూ.1.57 కోట్లతో ఆధునిక పరికరాలు**

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగస్టు నెలలో 'క్లీన్ సిటీస్, గ్రీన్ కమ్యూనిటీస్' అనే థీమ్‌తో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజల్లో పరిశుభ్రతపై నూతన చైతన్యం తీసుకురావడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

గతంలో స్థానిక ఎమ్మెల్యే పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు వారికి అవసరమైన ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. కాకినాడ నగరంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ, పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రూ.1.57 కోట్ల వ్యయంతో నూతన టిప్పర్లు, అధునాతన యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.

రానున్న రోజుల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు నూతన టిప్పర్లు, ఫాగింగ్ మెషిన్లు, స్ప్రేయర్లు వంటి అధునాతన పరికరాలను సమకూర్చుతున్నామని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ప్రత్యేకంగా నిధులు కేటాయించి, ఆర్డర్లు కూడా ఇచ్చినట్లు చెప్పారు.

పారిశుధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఆధునిక రక్షణ పరికరాలు, యంత్రాలను సకాలంలో అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. కాకినాడ నగరాన్ని రాష్ట్రంలోనే సుందరమైన, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.


**పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక చర్యలు**

కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చెత్త సేకరణ, పారిశుద్ధ్య వ్యవస్థను బలోపేతం చేయడం, దోమల నియంత్రణ, ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాకినాడ నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.నగరంలో చెత్త సేకరణను వేగవంతం చేసి, పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకురావడంలో జిల్లా కలెక్టర్ చేస్తున్న ప్రత్యేక కృషిని ఎమ్మెల్యే అభినందించారు. నగరవాసులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అధికారులకు సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రతి నెలా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కాకినాడ నగర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ. సుధాకర్, ఈఈ కనకరాజు, ఎంహెచ్ఓ డా. పృథ్వీచరణ్, ఇతర నగర పాలక సంస్థ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ శిల్ప్ బజార్‌ను సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలి





**కాకినాడ ప్రజలు ప్రదర్శనను సందర్శించి విజయవంతం చేయాలి**

**శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**

**కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 22:** చేతివృత్తిదారులు, హస్తకళాకారుల కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న గాంధీ శిల్ప్ బజార్ అభినందనీయమని శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ అన్నారు. కాకినాడ ప్రజలు కుటుంబ సమేతంగా ఈ ప్రదర్శనను సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.కాకినాడ అర్బన్ హాట్, శిల్పారామంలో ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడు రోజుల "గాంధీ శిల్ప్ బజార్ (జిల్లా స్థాయి)" ప్రదర్శనను శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ చేతివృత్తిదారులు, హస్తకళాకారుల నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది శిల్పారామంలో నిర్వహించే ఈ ప్రదర్శనలో ఈసారి వివిధ ప్రాంతాలకు చెందిన సరికొత్త, విభిన్న రకాల హస్తకళా ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని తెలిపారు.

ప్రదర్శనలో 40కి పైగా ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారని, చీరలు, బొమ్మలు, కీచైన్లు తదితర అనేక హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కాకినాడ ప్రజలు కుటుంబ సమేతంగా ప్రదర్శనను సందర్శించి కళాకారుల ప్రతిభను ప్రత్యక్షంగా తిలకించి వారిని ప్రోత్సహించాలని కోరారు.ప్రత్యేకంగా పిల్లలను ఈ ప్రదర్శనకు తీసుకురావడం ద్వారా వారిలో కళలు, హస్తకళలపై ఆసక్తి పెంపొందించవచ్చని, తమ ఖాళీ సమయాన్ని సృజనాత్మకంగా వినియోగించుకునేందుకు ఇది దోహదపడుతుందని ఎమ్మెల్సీ తెలిపారు. కాకినాడ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళాకారులకు ప్రత్యక్ష మార్కెటింగ్ వేదిక

జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ దళారీల ప్రమేయం లేకుండా దేశవ్యాప్తంగా ఉన్న హస్తకళాకారులు, చేనేత కార్మికులు తమ కళాఖండాలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేందుకు శిల్పారామం అద్భుతమైన మార్కెటింగ్ వేదికగా నిలుస్తోందన్నారు.గ్రామీణ కళలు, వైవిధ్యభరితమైన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ జాతీయ సమగ్రతను పెంపొందించడం శిల్పారామం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గతంలో జిల్లాలో నిర్వహించిన శిల్ప్ బజార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని గుర్తుచేశారు.ఆగస్టు 22 నుంచి 28 వరకు ఏడు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనలో మొత్తం 40 స్టాళ్లు---32 హస్తకళలు, 8 చేనేత స్టాళు అందుబాటులో ఉన్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మన ప్రాచీన కళలు అంతరించిపోకుండా రాబోయే తరాలకు అందించేందుకు ప్రజలు గాంధీ శిల్ప్ బజార్‌ను సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ శిల్పారామం సొసైటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమలలో న్యాయమూర్తి ఆధ్యాత్మిక దర్శనం

**వాడపల్లి వెంకన్న సన్నిధిలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా**





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 22:**గోదావరి గలగలలు.. పచ్చని కోనసీమ అందాలు.. ఆధ్యాత్మిక పరిమళాలతో అలరారే వాడపల్లి క్షేత్రంలో భక్తిభావం వెల్లివిరిసింది. కోనసీమ తిరుమలగా భక్తుల విశేష ఆదరణ పొందుతున్న వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా దర్శించుకున్నారు.వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం కోనసీమలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఏడు శనివారాల స్వామిగా భక్తుల విశ్వాసాన్ని చూరగొన్న ఈ క్షేత్రానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.ఈ నేపథ్యంలో ఆలయానికి విచ్చేసిన జడ్జి జునైద్ అహ్మద్ మౌలానాకు ఆలయ అధికారులు, సిబ్బంది సంప్రదాయబద్ధమైన ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని, ఆలయ ఆధ్యాత్మిక వాతావరణంలో కొంతసేపు గడిపారు.ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు జడ్జి మర్యాదపూర్వకంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను సమర్పించారు.

వాడపల్లి క్షేత్రానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాశస్త్యంతో పాటు, ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. బ్రహ్మోత్సవాల వంటి సందర్భాల్లో వేలాది మంది భక్తులు తరలివచ్చే ఈ క్షేత్రం భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా నిలుస్తోంది.జడ్జి ఆలయ దర్శనానికి వచ్చిన సందర్భంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## మందపల్లి మందేశ్వర స్వామి సన్నిధిలో భక్తుల సందడి

**తైలాభిషేకాలు, ప్రత్యేక పూజలతో భక్తిశ్రద్ధలు.. రూ.2.47 లక్షల ఆదాయం**



**కొత్తపేట, పెన్ పవర్, ఆగస్టు 22:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లిలోని శ్రీ మందేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో శనీశ్వర స్వామివారి అనుగ్రహం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.స్వామివారికి ముఖమండప తైలాభిషేకం, ఏకాదశ రుద్ర తైలాభిషేకం, మహాన్యాస పూర్వక తైలాభిషేకం వంటి ప్రత్యేక సేవలను భక్తులు నిర్వహించారు. తైలం సమర్పించి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు తిలదానం, స్వయం జపం హోమం, కేశఖండన, మాస కళ్యాణం తదితర సేవల్లో భక్తులు పాల్గొన్నారు.మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి క్షేత్రంలో శనివారం తైలాభిషేకానికి విశేష ప్రాధాన్యత ఉంది. శనీశ్వరుని కటాక్షం కోసం భక్తులు తైలం సమర్పించి, స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తూ భక్తిపూర్వకంగా ప్రార్థనలు చేశారు. కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని, కష్టాలు తొలగిపోవాలని స్వామివారిని వేడుకున్నారు. పూజల అనంతరం భక్తులు ఆలయంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయానికి ప్రత్యక్ష పూజల ద్వారా రూ.1,27,190 ఆదాయం లభించగా, పరోక్ష (ఆన్‌లైన్) పూజల ద్వారా రూ.82,900, అన్నప్రసాదం విరాళాల ద్వారా రూ.37,745 ఆదాయం సమకూరింది. మొత్తంగా శనివారం రూ.2,47,835 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం ప్రత్యేక పూజల సందర్భంగా మందపల్లి క్షేత్రంలో భక్తి సందడి నెలకొంది.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్న టీడీపీ శ్రేణులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 22:**రూరల్ నియోజకవర్గంలోని కాతేరు గ్రామంలో మల్లయ్యపేటలో "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు గురువారం ఇంటింటికి నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు, ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్, రూరల్ మండల అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ పాల్గొని ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రవిరామ్ కిరణ్ తెలిపారు.గత రెండు సంవత్సరాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులతో పాటు సంక్షేమ పథకాలు విస్తృతంగా అందుతున్నాయని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి నాయకత్వంలో గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ.1,736 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చినట్లు రవిరామ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమం కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ప్రభుత్వ పథకాల



ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గంగిన వీరహనుమంత రావు , గంగిన నాని , గంగిన జాహ్నవి , మద్దామణి , కోల్లి వెంకట్రావు, మాడా ఈశ్వరరావు, కాకర్ల మరియాదాసు,వేముల దుర్గప్రసాద్,కాకర్ల.పద్మావతి జీవి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ అవకాశం వస్తే ఎంపీటీసీలుగా పోటీ చేయండి





**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగస్టు 22:**ఇప్పటివరకు ఎంపీటీసీ సభ్యులుగా తమ తమ ప్రాదేశిక నియోజకవర్గాల్లో సేవలందించిన సభ్యులు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం లభిస్తే మరోసారి పోటీ చేసేందుకు ప్రయత్నించాలని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆమె అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎంపీపీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. నాచుగుంట పంచాయతీ పరిధిలోని కొత్తగూడెంలో రహదారి వెంబడి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. నిబంధనల ప్రకారం పంచాయతీ నుంచి డబ్బులు చెల్లిస్తే విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని గొల్లగూడెం ఏఈ తలారి వేణు తెలిపారు.
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సాధారణ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేబ్రోలు పీహెచ్‌సీ వైద్యుడు శ్రావణ్‌రెడ్డి సూచించారు. రెండు, మూడు రోజుల పాటు వైరల్ జ్వరాలతో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని, ప్రజలకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని ఎంపీటీసీలను కోరారు. జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య కార్యకర్తలకు సమాచారం అందించి, అవసరమైతే పీహెచ్‌సీలో వైద్య సేవలు పొందేలా ప్రజలకు సూచించాలని తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి రామలింగం కి ప్రెస్ క్లబ్ నివాళులు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు22 :** సీనియర్ పాత్రికేయులు స్వర్గీయ దేవులపల్లి రామలింగేశ్వర శర్మ (వెలుగు రామలింగం) అకాల మృతికి చింతిస్తూ ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఆవరణలో శనివారం సంతాప సభ జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతా బాల విజయ సారధి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పాల్గొన్న జర్నలిస్టులు ముందుగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు శైలేంద్ర, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మండేల శ్రీరామమూర్తి, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గోపి, మాజీ అధ్యక్షులు రామనారాయణ, తదితరులు మాట్లాడారు. రామలింగంతో వారి అనుబంధాన్ని తెలిపారు. పంచుకున్నారు. ఆత్మగౌరవాన్ని కాపాడు కుంటూ జర్నలిజంలో 40 ఏళ్ల ఆయన ప్రస్తానం నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ట్రెజరర్ పురుషోత్తం కుమార్, కార్యవర్గ సభ్యులు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియామకం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్ ఆగస్టు 22:**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) డైరెక్టర్‌గా ఐఐటీ బాంబేలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు కేంద్ర విద్యాశాఖ ఉన్నత విద్యా విభాగం ఆగస్టు 19న నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొఫెసర్ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఐదేళ్ల వరకు పదవిలో కొనసాగనున్నారు. ప్రొఫెసర్ కృష్ణారావుకు రవాణా వ్యవస్థల ఇంజినీరింగ్, పట్టణ రవాణా ప్రణాళిక రంగాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా బోధన, పరిశోధన అనుభవం ఉంది. ఈయన కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జేఎన్‌టీయూ) నుంచి 1984లో సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. 1986లో మద్రాస్‌లోని భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటి) నుంచి రవాణా ఇంజినీరింగ్‌లో మాస్టర్స్, పట్టణ రవాణా ప్రణాళికలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1996లో ఐఐటీ బాంబేలో చేరిన ఈయన సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. వివిధ కీలక పరిపాలనా బాధ్యతలు నిర్వహించిన ఈయన స్థిరమైన పట్టణాభివృద్ధి, రవాణా ప్రణాళిక, ప్రయాణ ప్రవర్తన నమూనాలు, ట్రాఫిక్ రూపకల్పన, విశ్లేషణ, రహదారి నిర్వహణ తదితర అంశాలపై పరిశోధనలు సాగించారు. ప్రొఫెసర్ కృష్ణారావు పరిశోధన, బోధన రంగాల్లో చేసిన విశేష కృషికిగాను ఐఐటీ బాంబే ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ అవార్డులను 2008, 2012, 2016లో అందుకున్నారు. ఇప్పటివరకు 20 మంది డాక్టరేట్ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించారు. 100 మందికి పైగా సాంకేతిక విద్యార్థుల పరిశోధనలకు దిశా నిర్దేశం చేశారు. ఈయనకు అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో అనేక పరిశోధనా ప్రచురణలు ఉన్నాయి. భారతదేశానికి అనువైన రహదారి సామర్థ్య ప్రమాణాల రూపకల్పనలో ఈయన కీలకంగా పనిచేశారు. ముంబై, నవీ ముంబై, పూణే మెట్రో రైలు వ్యవస్థల మాస్టర్ ప్లాన్ల తయారీలోనూ, ముంబై మహానగర ప్రాంతంలో ప్రతిపాదిత ప్రయాణికుల జల రవాణా వ్యవస్థల ప్రణాళికలోను ప్రొఫెసర్ కృష్ణారావు విశేష సేవలందించారు. ప్రొఫెసర్ కృష్ణారావు ఐఐటి బాంబేలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా, పట్టణ శాస్త్రం, ఇంజనీరింగ్ కేంద్రం అధిపతిగా, అసోసియేటెడ్ డీన్, డీన్, డిప్యూటీ డైరెక్టర్ తదితర ఉన్నత పరిపాలన బాధ్యతలు సైతం సమర్థవంతంగా నిర్వర్తించారు. రవాణా ఇంజినీరింగ్, మౌలిక వసతుల ప్రణాళిక రంగాల్లో విస్తృతమైన విద్యా, పరిశోధనా, పరిపాలనా అనుభవం ఉన్న ప్రొఫెసర్ కృష్ణారావు నియామకం ఏపీ నిట్ అభివృద్ధికి మరింత ఉపయోగపడనుంది. ప్రొఫెసర్ కృష్ణారావు త్వరలోనే ఏపీ నిట్ డైరెక్టర్ గా భాధ్యతలు చేపట్టనున్నారని అధికారులు వివరించారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల లో స్వచ్ఛ ఆంధ్ర




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల లో శనివారం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. ఎస్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర, పరిపాలన, పారిశుధ్య , భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. యం. ఎస్.. రాజు మాట్లాడుతూ, "పర్యావరణాన్ని రక్షించడం మానవజాతి భవిష్యత్తును రక్షించడమేనని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పారిశుధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదన్నారు. సమన్వయాధికారి డా. వి. సూర్యారావు మాట్లాడుతూ, "ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం" అని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. "పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది" అని పేర్కొన్నారు.
కళాశాల పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు, మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కె. వి. శివప్రసాద్, ప్రొఫెసర్ లు డా. శ్రీనివాస్ నాయక్, డా. రమేష్, డా. శారద, డా. సుశీల, డా. అపర్ణ, డా. స్వర్ణతో పాటు వివిధ విభాగాల అధిపతులు, బోధన , బోధనేతర , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 23:** ఉపాధ్యాయులు తమ విద్యా నైపుణ్యాలు, బోధనా సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకునేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు.
శనివారం గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సెక్టార్ స్థాయి శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, వారిలో విద్యా నైపుణ్యాలు, సామర్థ్యాలను సమర్థవంతంగా అభివృద్ధి చేసే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను నేర్చుకుని తరగతి గదుల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను విద్యార్థుల అభ్యసనలో ఉపయోగించినప్పుడే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 టి. మల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, కోర్స్ డైరెక్టర్ సీహెచ్. సత్యవతి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మల్లమ్మదేవి శ్రీరాములు, స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ మడకం వెంకన్న దొర, సీహెచ్. నాగేశ్వరరావు, రోలుపల్లి సత్యనారాయణ, బి. సత్యనారాయణ, జె. చిన్నాలమ్మ, పి. గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



-వి.ఆర్.పురం ఎస్.ఐ.సాధిక్,పోలీసుసిబ్బంది.


**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.22**
భద్రాచలం,పాల్వంచ,కొత్తగూడెం,పరిసరప్రాంతాల నుండిపాతసామాన్లుకొనడానికి,మరియురహదారులప్రక్కనఉన్నచెత్తలోపనికిరాని, పాతవస్తువులుఏరుకోవడానికి,గుర్తుతెలియని, వ్యక్తులువచ్చి,మీగృహాల వద్దతనిఖీలుచేసిరాత్రిసమయంలోవచ్చిదొంగతనాలు చేయడానికిఅవకాశంఉందని,మండలప్రజలుఅప్రమత్తంగాఉండాలని,వి.ఆర్.పురంఎస్.ఐ.సాధిక్,ఒకప్రకటనలోకోరారు.
మండలంలోనివివిధగ్రామాల్లో అనుమానిత,వ్యక్తులుతిరుగుతున్నట్లయితే,వెంటనే,పోలీసులువారికిసమాచారంఇవ్వాలని, కోరారు.ఎవరైనా కొత్తవ్యక్తులుగానివస్తేవారిపట్లనిఘాఉంచాలని,స్పష్టం చేశారు.


## అర్చకుని పరామర్శించిన గడ్డమణుగు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 22;** జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన శివాలయం అర్చకులు కోట ప్రభాకర శర్మ కారు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నేత, మాజీ జడ్పిటిసి, ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్, జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పోల్నాటి బాబ్జితో కలిసి శనివారం ప్రభాకర శర్మను పరామర్శించారు.
ప్రమాదంలో ప్రభాకర శర్మ స్వల్ప గాయాలతో బయటపడటం అదృష్టకరమని రవికుమార్, బాబ్జి పేర్కొన్నారు. మహాశివుని కృపతో ఆయనకు ప్రాణాపాయం తప్పిందని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈయనతో పాటు స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి ఇయర్ 2౦3 లో ఫేజ్ 2 లో నాలుగవ రోజు ట్రైనింగ్ క్లాస్ లు





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 22.**తాడేపల్లిగూడెం మునిసిపలిటీ కి చెందిన 60 మంది అంగన్వాడీ కార్యకర్తలకు అనగా శనివారం తాడేపల్లిగూడెం జెడ్ పి హై స్కూల్ నందు జ్ఞానజ్యోతి ఇయర్ 2౦3 లో ఫేజ్ 2 లో నాలుగవ రోజు ట్రైనింగ్ క్లాస్ లు సి డి పి ఓ టి ఎల్ సరస్వతి నిర్వహించరు. . ఈ శిక్షణ కార్యక్రమం లో సమ్మిళిత విద్య బోధన గురించి వైకల్యాలు మొదలగు విషయాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సి హెచ్ కె దుర్గ భవాని, కె విశాలాక్షి, డి ఆర్ పి స్ జి రఘు, మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com